



కామారెడ్డిలో మొదటి బహుమతి గెలుపొందిన ముగ్గు



కామారెడ్డిలో ముగ్గులు వేస్తున్న మహిళలు

బాన్సువాడలో..

ముగ్గు లాలికే..!

- 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీకి విశేష స్పందన
- ముగ్గులు వేసేందుకు భారీగా తరలివచ్చిన మహిళలు, యువతులు
- ఆకట్టుకున్న రంగు రంగుల రంగవల్లులు, ముత్యాల ముగ్గులు
- ముగ్గులు ఉంటేనే ఇంటికి అందం
- మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి
- తెలుగు సాంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహిస్తున్న 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్'
- మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి

కామారెడ్డి టౌన్/దోమకొండ, జనవరి 7: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. కామారెడ్డి పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాల మైదానంలో 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు... పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు... రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన' సహకారంతో ముత్యాల ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ సంస్థల సౌజన్యంతో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన వచ్చింది. ఉదయం 10 గంటలకే మహిళలు, యువతులు భారీ సంఖ్యలో మైదానానికి చేరుకున్నారు. 10.30కు ప్రారంభమైన ముగ్గుల పోటీల్లో రంగు రంగుల ముగ్గులు వేశారు. ఇందులో

శారు. కాగా పోటీల్లో పాల్గొన్న 45 మందికి కూడా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలతో సరస్వతీ శిశుమందిరం మైదానమంతా మహిళలు, యువతులతో కోలాహలంగా మారింది. ఈ ముత్యాల ముగ్గుల పోటీకి స్పాన్సర్లుగా రాధిక కన్‌స్ట్రక్షన్, రాధిక మెస్, శ్రీ వారి ఎకోటౌన్‌షిప్ వారు వ్యవహరించారు. ఈ

ప్రతీ ఇంటి ముందు ముత్యాల ముగ్గులు ఉంటేనే ఆ ఇంటికి అందమని కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. అలాంటి ముగ్గులు ఉండే ఇంటికి మహిళామణులే అందమన్నారు. అలాంటి మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనూ రాణించాలని కోరారు. మహిళలు తమ ఇళ్ల ముందు ఆవు పేడతో కల్లాపి చల్లి రంగు రంగుల ముగ్గులు వేసేది దేవతలను భువిపైకి ఆహ్వానించడానికేనని అన్నారు. ఆదివారం ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీల్లో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గులు అన్నారు. రంగు రంగుల ముగ్గులు, చుక్కల ముగ్గులు వేసే గొప్ప పండుగ అన్నారు. మహిళల కోసం ప్రత్యేక పండుగ కేవలం సంక్రాంతి యేనన్నారు. ఈ పండుగను మహిళలు ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సకల సౌభాగ్యాలు, పసుపు కుంకుమలు కలకాలం ఉండాలనే మహిళలు ముగ్గులు వేస్తారన్నారు. ముగ్గులు అంటేనే వీటికి సంకేతమన్నారు. పూజ గదిలో, వాకిళ్లలో, పూజలు ప్రారంభించే ముందు, హోమ గుండం తదితర చోట్ల కూడా ముగ్గులు వేయడమంటే వాటికున్న ప్రాధాన్యత తెలుస్తుందన్నారు.

జాగృతి హాస్పిటల్ తరపున రుద్రంగి గంగాధర్ 4వేల రూపాయలు అందజేశారు. ఇక మూడవ బహుమతిని వెంకటేశ్వర హాస్పిటల్ తరపున హబీబ్ 3వేల రూపాయలు నగదు బహుమతిని అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి సన్‌షైన్ పాఠశాల తరపున కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా హాజరైన బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ సరితాదేవి మాట్లాడుతూ చిన్న నాటి నుంచే ముగ్గులు ప్రతీ మహిళ నేర్చుకోవాలని సూచించారు. ముగ్గులు వేయడం వల్ల మహిళలు తమకు తెలియకుండా ఎక్సర్‌సైజ్‌లు చేసిన వారు అవుతారని, ఇలా చేయడం వలన మహిళలు ఆరోగ్యంగా తయారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్సీ ఇన్‌చార్జి వెంకట రమణ, రిపోర్టర్లు దస్తాగౌడ్, గణేష్, గఫర్, భవానీ సింగ్, చంద్రశేఖర్‌గౌడ్, నారాయణ, గొల్ల రంజిత్, సిద్ధి సుప్రీం, మంగలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలో మొదటి బహుమతి అందుకుంటున్న ఏ.శృతి



రెండో బహుమతి పి. స్వప్న



మూడో బహుమతి కె. అశ్విని



బాన్సువాడలో మొదటి బహుమతి పొందిన నవనీత



రెండో బహుమతి పొందిన పూజిత



మూడో బహుమతి పొందిన ప్రియాంక

మహిళా చైతన్యం ఎంతో బాగుంది

- ఏ.శృతి, మొదటి బహుమతి పొందిన మహిళ

మహిళల చైతన్యం కోసం ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముగ్గుల పోటీలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. ముగ్గులు వేయడం కళను వెలికితీసేందుకు దోహదపడుతుంది. జనవరి వచ్చిందంటే చాలు ఆంధ్రజ్యోతి ఆధ్వర్య ంలో ఎప్పుడు ముగ్గుల పోటీలు ఉంటాయని ఎదురు చూస్తాను. ఈ ముగ్గుల పోటీలో మొదటి బహుమతి పొందడం చాలా సంతోషంగా ఉంది.

ముగ్గుల పోటీ నిర్వహించడం సంతోషంగా ఉంది

- పందిర్ల స్వప్న, రెండో బహుమతి పొందిన మహిళ

ప్రతీ సంవత్సరం ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న ముగ్గుల పోటీకి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం అందులో నేను పాల్గొనడం సంతోషంగా ఉంది. మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం. ఇలాగే ప్రతీ సంవత్సరం కూడా ముగ్గుల పోటీలతో పాటు ఇతర కార్యక్రమాలు కూడా నిర్వహిస్తే మహిళల్లో ఎంతో చైతన్యం వస్తుంది.

ముఖ్యంగా చుక్కల ముగ్గులు, ప్రకృతి పరమైనవి, సందేశాలు ఇచ్చేవి తదితర ముగ్గులను పరిగణలోకి తీసుకుని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతిని ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతిని కామారెడ్డి పట్టణంలోని కాకతీయనగర్ కాలనీకి చెందిన ఏ. శృతి గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతిని మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన పి.స్వప్న, తృతీయ బహుమతి విద్యానగర్ కాలనీకి చెందిన ఏ. అశ్విని గెలుపొందారు. ప్రథమ బహుమతికి రూ.6 వేలు, ద్వితీయ బహుమతికి రూ.4వేలు, తృతీయ బహుమతికి రూ.3వేల నగదు బహుమతులను, మెమోంటోలను అందజే

కార్యక్రమంలో రచయిత సిరిగాధ శంకర్, న్యాయ నిర్ణేతలు విజయశ్రీ, శివరంజని, ఏబీఎన్ కరస్పాండెంట్ శ్రీపతి, ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ పంచరెడ్డి ప్రశాంత్, రిపోర్టర్లు శ్రీనివాస్, గనోబ భాస్కర్‌రావు, రాజ్‌కుమార్, అనిల్, శివకుమార్, సురేష్, శివశంకర్, స్వామి, బాల కిషన్, కెమెరా మెన్ అనిల్‌రెడ్డి, సర్క్యులేషన్ ఇన్‌చార్జీ నరేందర్, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులు ఉంటేనే ఇంటికి అందం

- కామారెడ్డి మున్సిపల్ వైస్ పర్సన్ ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి



బాన్సువాడలో ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

బాన్సువాడలో..

బాన్సువాడ: బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళశాలలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు భారీ స్పందన లభించింది. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారని తెలుసుకున్న మహిళలు, విద్యార్థినులు ఉదయం 10 గంటలకు జూనియర్ కళాశాలకు చేరుకున్నారు. చుక్కల వరుసలతో ముగ్గులు వేయాలని సూచన ఉండటంతో మహిళలు చుక్కల ముగ్గులకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ పోటీలకు 150 మంది మహిళలు, విద్యార్థినులు హాజరయ్యారు. రెండు గంటల పాటు మహిళలు ఎంతో శ్రమించి ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా గిరి జ గాయత్రి, సౌమ్య అనే ఉపాధ్యాయురాలు వ్యవహరిం చారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతి ఆదిత్య చిట్‌ఫండ్ కంపెనీ తరఫున మేనేజింగ్ డైరెక్టర్ దిగంబర్ 6 వేల రూపాయల బహుమతిని అందజేశారు. రెండవ బహుమతిని



బాన్సువాడలో ముగ్గులను పరిశీలిస్తున్న అతిథులు, ఆంధ్రజ్యోతి సిబ్బంది



కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి

అట్టహాసంగా ప్రారంభమైన జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు

- పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, కలెక్టర్ జితేష్ వి.పాటిల్
- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు

కామారెడ్డి టౌన్, జనవరి 7: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం రాత్రి 67 వ అండర్ -17 జాతీయస్థాయి కబడ్డీ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌లు హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఆ తర్వాత ఆయా రాష్ట్రాల కబడ్డీ టీముల నుంచి గౌరవ వందనం స్వీకరించడంతో పరిచయం చేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. అనంతరం కబడ్డీ పోటీలను కలెక్టర్, ఎమ్మెల్యేలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడంతో పాటు తెలంగాణ వర్సెస్ వెస్ట్ బెంగాల్ ట్రయల్‌రన్ పోటీని ఎమ్మెల్యే ఆడి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానం స్వీకరించాలని తెలిపారు. ఓటమి చెందిన వారు తిరిగి ప్రయత్నిస్తే భవిష్యత్తులో విజయాన్ని సాధిస్తారని తెలిపారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు కామారెడ్డిలో మొట్ట మొదటిసారిగా నిర్వహించినందుకు ఎస్‌జీఎఫ్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. క్రీడల నిర్వహణకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు, కోచ్‌లు క్రీడలు విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ కామారెడ్డిలో జాతీయ స్థాయి పోటీలు విజయవంతమయ్యే విధంగా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. వివిధ రాష్ట్రాల క్రీడాకారులు ఇక్కడికి వచ్చినందుకు తనకు ఆనందంగా ఉందని తెలిపారు. క్రీడలను నిర్వహణకు సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 11 వరకు కబడ్డీ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజు, జిల్లా యువజన క్రీడల అధికారి దామోదర్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి నాయబ్‌రాసూల్, రాష్ట్ర ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రాంరెడ్డి, దాతలు పైడి ఎల్లారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు అనిల్, దామోదర్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిరోజు నాలుగు జట్ల మధ్య పోటీ

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమైన కబడ్డీ పోటీల్లో ట్రయల్‌రన్ కబడ్డీ పోటీల అనంతరం మొదటి రోజు నాలుగు జట్ల మధ్య పోటీ జరిగింది. ఇందులో తెలంగాణ వర్సెస్ వెస్ట్‌బెంగాల్, కేరళ వర్సెస్ జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్ వర్సెస్ జమ్ము కశ్మీర్, తమిళనాడు వర్సెస్ నవోదయ విద్యాసంస్థల టీంలు తలపడ్డాయి. తెలంగాణ వర్సెస్ వెస్ట్ బెంగాల్ టీమ్‌లో టాస్‌ను తెలంగాణ జట్టు గెలిచి మొదట కూతను ప్రారంభించింది. ఇలా నాలుగు జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీల్లో మొదటి రోజు కేరళ జార్ఖండ్‌పై 26 పాయింట్లు సాధించి విజయం సాధించింది. హిమాచల్ ప్రదేశ్ జమ్మూ కశ్మీర్‌పై 36 పాయింట్లు సాధించి విజయం సాధించింది. తమిళనాడు 18 పాయింట్లు సాధించి విజయం సాధించింది. తెలంగాణ వెస్ట్ బెంగాల్‌పై 8 పాయింట్లు సాధించి విజయం సాధించింది.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి



కబడ్డీ ఆడుతున్న తెలంగాణ, పశ్చిమ బెంగాల్ జట్లు

వికసిత్ భారత్ సంకల్పయాత్ర



గోవింద్‌పేట్‌లో పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

ఆర్మూర్‌రూరల్, జనవరి7: ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధాన మంత్రి అవాజ్ యోజన పథకం, ఉజ్వల గ్యాస్, ముద్ర లోన్, అయుష్మాన్ భారత్ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండ మీది గంగాధర్, ఎంపీటీసీసభ్యుడు రాజ్‌కుమార్, సొసైటీ ఛైర్మన్ మహిపాల్, మండల కార్యాలయ సూపరిండెంట్ లక్ష్మీ, ఏపీవో ఉమ్మెడ సురేష్, ఏపీఎం గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

మెండోర: వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరుతో కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇప్పటి వరకు పొందని అర్హులకు వాటి ప్రయోజనాలు పొందేందుకు ప్రజల వద్దకే మోదీ గ్యారెంటీ వాహనం చేరుకుంటుంది. మోదీ గ్యారెంటీ వాహనం వద్ద అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రతీఒక్క లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం మండలంలో దూదిగాం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ ఈయాత్ర లక్ష్యాలు కేంద్ర ప్రభుత్వ పథకాల పొందడానికి అర్హులై ఉండి అప్పటి వరకు వాటి ప్రయోజనాలు పొందని ప్రజల వద్దకు మోదీ గ్యారెంటీ కారు చేరుకుంటుంది. ప్రతీ అర్హునికి వద్దకు వందశాతం కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిని సమకూర్చాలన్నది ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పథకాలకు సంబంధించిన సమాచార వ్యాప్తి వాటి గురించి అవగాహన కల్పించడం లబ్ధిదారుల వ్యక్తిగత అనుభవాన్ని తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ లక్ష్మీ, అడిషనల్ ఇఆర్‌వో మధుసూన్, తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఎం విక్రంరెడ్డి, బీజేపీ నాయకులు నిమ్మల శ్రీనివాస్, కోమన్‌పల్లి నడ్పన్న, మార ముత్యంరెడ్డి అల్లూరి ముత్యంరెడ్డి, రాకేష్, మహిపాల్‌రెడ్డి, సంగీత, డ్వాక్రా మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

సేవ చేయడంతోనే ఆనందం

● లయన్స్ క్లబ్ ఇంటర్నెషనల్ డైరెక్టర్ బాబురావు

డిచ్‌పల్లి,జనవరి 7: జీవితంలో ఇతరులకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరొకటి లేదని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు పేర్కొన్నారు. ఆదివారం నిజామాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన లయన్స్ క్లబ్ సభ్యుల సమావేశం డిచ్‌పల్లి మండలంలోని బర్దిపూర్ శివారులోని అమృతగార్డెన్‌లో జరిగింది.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ .. ప్రతీ ఒక్కరూ సమయపాలన అలవర్చుకోవాలని ఉద్బోధించారు. లయన్స్ క్లబ్‌లు చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా లయన్స్‌క్లబ్ రిజియన్ ఛైర్మన్ శంకర్ పురస్కారాలు ప్రదానం చేశారు. ఈసందర్భంగా బాబురావు మాట్లాడుతూ..సేవా కార్యక్రమాలతో ఆత్మసంతృప్తి కలగలేదని ప్రపంచ వ్యాప్తంగా లయన్స్‌క్లబ్‌లు నిస్వార్థంగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రిజియన్ ఛైర్మన్ మేడికొండ శంకర్, కార్యదర్శి ద్వారక దాస్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోటగిరి,జనవరి7: దేశ ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ పేర్కొన్నారు. కోటగిరి మండలంలోని సుద్దులం, కొత్తపల్లి గ్రామాలలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సాబ్ కా సాత్ సాబ్‌కా వికాస్ నినాదంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నవభారత నిర్మాణంలో అమృత కాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఔన్నత్యంపై ప్రధాని సందేశాన్ని వినిపించి ప్రతిజ్ఞ చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మారుతి, ఎస్‌బీఐ మేనేజర్ శివకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మణి, ఆర్ఐ సయ్యద్ హుస్సేన్, సర్పంచ్‌లు సాయిలు, భారతి, పంచాయతీ కార్యదర్శులు కవిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నిజాంపూర్, తుంగినిలలో గ్రామసభలు

నవీపేట,జనవరి7: మండలంలోని నిజాంపూర్, తుంగినిలలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామసభలు నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీవో రామకృష్ణ, తుంగిని సర్పంచ్ విజయ, ఆర్ఐ మోహన్, మెడికల్ ఆఫీసర్ స్రామాట్ యాదవ్, ఏపీఎం భూమేష్ గౌడ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ లక్ష్మీ, ఏఈవో వసంత్, రమేష్, జనార్ధన్, తదితరులున్నారు.

ఘనంగా మల్లన్నస్వామి జాతర

ఆర్మూర్‌రూరల్, జనవరి7: అలూర్ మండల కేంద్రంలో ఆదివారం మల్లన్నస్వామి (కండే రాయుడు) రెండో జాతర ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో బోనాలతో తరలివచ్చి పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మల్లన్నస్వామి ఆలయం చుట్టు రథం (షిడే) 19సార్లు ప్రదక్షిణ చేయించారు. రథాన్ని లాగడంలో భక్తులు, గ్రామస్థులు పోటీపడి ఉత్సాహం చూపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు నలిమెల మోహన్, సర్పంచ్ కల్లెం మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్, ఎంపీటీసీ ,వీడీసీసభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సాయి పారాయణం

ముప్కాల్, జనవరి7: ముప్కాల్ మండలంలోని పడిలేచిన మర్రిచెట్టు దేవస్థానం వద్ద శివసాయి మందిరంలో ఆదివారం నాల్గవ రోజు సప్తహ పారాయణం కొనసాగుతుంది.అవధూతనంద సరస్వతిస్వామి దివ్యశీస్సులతో ప్రారంభమైన పారాయణం 108జంటలతో కొనసాగుతోంది. ఉదయం, సాయంత్రం సాయిభజనలు, కీర్తనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు

భర్త ఇంటి ముందు భార్య ఆందోళన

ఆర్మూర్‌రూరల్, జనవరి7: ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ గ్రామంలో వివాహిత తన ఇద్దరు పిల్లలతో ఆదివారం భర్త ఇంటి ముందు ఆందోళన చేసింది. ఇద్దరు పిల్లలు ఉండగా మరో వివాహం చేసుకున్న భర్తపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని భర్త ఇంటి ముందు ఇద్దరు పిల్లలతో బైఠాయించింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఫత్తేపూర్ గ్రామానికి చెందిన గంగాధర్‌కు బాల్కొండకు చెందిన కావ్యతో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. ఇలా ఉండగా గత కొంత కాలంగా ఇద్దరి మధ్య గొడవలు జరిగి కావ్య తన తల్లిగారి ఇంటి వద్ద ఉంటోంది. భార్య భర్తకు గొడవకు సంబంధించిన కేసు కోర్టులో ఉండగా భర్త గంగాధర్ ఇటీవల మరో వివాహం చేసుకున్నాడు. ఈ విషయం తెలిసిన కావ్య భర్త గంగాధర్ ఇంటి ఎదుట తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆందోళన చేసింది. భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా మరో వివాహం చేసుకున్న గంగాధర్‌పై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది.

చెరువులో పడి మహిళ మృతి

ఎడపల్లి, జనవరి 7: మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామ చెరువులోపడి మహిళ మృతి చెందినట్లు ఎడపల్లి ఎస్సై విక్రమ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాదరి నర్సవ్వ (47) అనే మహిళ గత 3 సంవత్సరాల క్రితం తన భర్త చనిపోవడంతో మనస్తాపానికి గురై బాధపడతూ ఉండేదని, తన కుమారుడు కూడా గత సంవత్సరం బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లడంతో ఇంకా మనస్తాపానికి గురై ఆదివారం ఉదయం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. మృతురాలి కూతురు బోయి సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ముప్కాల్, జనవరి7: మండల కేంద్రంలోని జోగు చిన్న నర్సయ్య, నడ్పి నడ్పమ్మ, జోగు భూదేవి ఇటీవల అనారోగ్యంతో అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబసభ్యులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్‌కుమార్ పరామర్శించారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యంరెడ్డి, ప్రవీణ్, విజయ్, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


రామడుగులో సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు బిక్షపతి

రైతు భరోసా నిధులను విడుదల చేయాలి

సిరికొండ జనవరి 7: రైతులకు పంట సహాయం కోసం ప్రభుత్వం విడుదల చేస్తానన్నా రైతు భరోసా పథకంలో నిధులను విడుదల చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిక్షపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం సిరికొండ మండలంలోని రామడుగు గ్రామంలో ఆదివారం జరిగింది . ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష, కార్యకర్యదర్శులు బిక్షపతి, భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి బిక్షపతి మాట్లాడుతూ జిల్లాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం పోరాడాలని సూచించారు. రైతుల పక్షాన మన సంఘం ముందుండి పోరాడాలని ఆయన కోరారు. రైతులకు పంట సహాయం కింది చేస్తానన్నా రైతు భరోసా పథకంలో నిధులు విడుదల చేయడంతో పాటు క్వింటాలు ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించాలని బిక్షపతి ప్రభుత్వాన్ని కోరారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. ఇంటి నిర్మాణానికి స్థలమున్న వారికి రూ.ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి,దుడ్డు గంగాధర్,దత్తాద్రి,ఊశన్న,నారాయణరెడ్డి, సంతోష్,దుర్గన్న,శంకర్,సురేష్,రాజ్‌కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయోధ్య రాములోరి అక్షింతల శోభాయాత్ర


అయోధ్య అక్షింతలను ఎంపీ అర్వింద్‌కు అందజేస్తున్న హిందూ సంఘాల ప్రతినిధులు


కళ్యాపూర్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్థులు


శ్రీరాముని అక్షింతలు గ్రామ కమిటీకి అందజేస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, జనవరి 7:అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా అయోధ్య రామయ్య అక్షింతలను ఆదివారం పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్‌కు హిందూ సంఘాల ప్రతినిధులు కలిసి అందజేశారు. రామమందిర నిర్మాణం ఒక కల అని ప్రారంభోత్సవంలో పాల్గొనను్డటం అదృష్టంగా భావిస్తున్నానని అర్వింద్ అన్నారు.

రెంజల్: మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో ఆదివారం అయోధ్య రామయ్య పూజిత అక్షింతలను గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో మహిళలు మంగళహారతులతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ నెల 22న అయోధ్యలో రాములోరి గుడి ప్రారంభానికి గ్రామంలోని ప్రతీ ఇంటికి రాముల వారి అక్షింతలు అందించాలన్న సంకల్పంతో ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. గ్రామంలోని చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలందరు ఆలయం వద్దకు చేరుకుని అక్షింతలకు ప్రత్యేక పూజలు చేసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను పంపిణీ చేశారు.రాముల వారి చిత్రపటంతో అక్షింతలను ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశం నిరంజని సాయిలు,ఉపసర్పంచ్, మోహన్, మురళీ, నవీన్, జీవన్, తదితరులున్నారు.

ధర్పల్లి:మండల కేంద్రంలో ఆదివారం అయోధ్య రామాలయ తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అక్షింతలను గ్రామ అభివృద్ధి కమిటీకి అందజేశారు. సోమవారం ఉదయం 6గంటల నుంచి ప్రతి ఇంటికి శ్రీరాముని అక్షింతలు చేరుతాయని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. పవిత్రమైన రామాలయ అక్షింతలను ప్రతి హిందు కుటుంబం మంగళహారతులతో స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ అర్గుల్ రాజేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్పతి, నారాయణ, నరేష్, రాము, గంగాధర్‌గౌడ్, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంలోని జంగంగల్లీ కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరామ జన్మభూమి అయోధ్య పూజిత అక్షితల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జంగంగల్లి కాలనీ వాసులు శక్కర్‌నగర్‌లోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరామ నామస్మరణతో అక్షింతలను కాలనీలలోకి తీసుకెళ్లి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మంగళహారతులతో, భక్తి శ్రద్ధలతో ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జంగం గల్లి కాలనీ వాసులు పురాజే అజయ్‌కుమార్,సంజీవ్‌కుమార్ యాదవ్‌రావు, తదితరులు ఉన్నారు.

సిద్ధులగుట్టపై ధ్యాన ఆత్మజ్ఞానం

ఆర్మూర్‌టౌన్ జనవరి7: ఆర్మూర్‌లోని నవనథ సిద్దులగుట్టపై సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రం ఆధ్వర్యంలో ఆనంద ఆదివారం ధ్యాన ఆత్మజ్ఞాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన ఆత్మజ్ఞానాన్ని పిరమిడ్ ధ్యాన మందిరాలు గొప్ప శక్తి క్షేత్రాలని సిద్దులగుట్టపై ఉన్న పిరమిడ్‌లో ధ్యానం చేసి జ్ఞానం పొందాలని, ప్రతీఒక్కరు ప్రతీరోజు ధ్యానం చేస్తూ శాఖహారం భూజిస్తూ ఆనందం పొందాలని శ్రీశ్రీశ్రీ హరిచార నారాయణస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పిరమిడ్ సేవదళ్ అధ్యక్షుడు భూపతి రాజు, పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షుడు సాయికృష్ణరెడ్డి, తిరుమల గంగారాంరెడ్డి, నల్ల గంగారెడ్డి, కునింటి శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, నారాయణ, రాజారాం, సంతోష్‌కుమార్, అమృత్‌రావు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపుల ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం


సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్

బోధన్ రూరల్, జనవరి 7 : మున్నూరు కాపుల ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ మున్నూరు కాపు సంఘంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు తమ కులం అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఎవరూ ఏ పార్టీలో ఉన్నప్పటికీ మున్నూరు కాపు సంఘం ప్రతినిధిగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. ఐకమత్యంతోనే కుల సంఘం అభివృద్ధి బాటలో పయణిస్తుందన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి మున్నూరు కాపులో పేద కుటుంబాలను ఆదుకునేందుకు ప్రణాళికను రూపొందించుకోవాలని ఆయన పేర్కొన్నారు. బేషజాలకు వెళ్లకుండా మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు తమవంతుగా కృషి చేయాలని, అప్పుడే సమాజంలో మున్నూరు కాపులకు మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు బీర్కూర్ బుజ్జి, కార్యదర్శి మాసుల శ్రీను, ఉపాధ్యక్షులు సాయిలు, గంగాధర్, ఎంఎల్ బాబు, యువజన అధ్యక్షులు ఏశాల రవి, ఎర్రం సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సంజీవ్, ఎడపల్లి ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు కంజర్ వినాయక రాజు, నవీన్, అజయ్, నర్సింగ్‌తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.


ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న వైస్ ఎంపీపీ యోగేష్

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

రెంజల్,జనవరి7: మండలంలోని నీలా గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా రూ.8లక్షలతో గ్రామంలోని పెద్దమ్మతల్లి ఆలయ ప్రహరీ నిర్మాణానికి రూ.4లక్షలు, యాదవ సంఘం ప్రహరీ నిర్మాణానికి రూ.4లక్షలతో ఆదివారం ప్రహరీ నిర్మాణం కోసం వైస్ ఎంపీపీ యోగేష్ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ధర్మపురి అర్వింద్ సహకారంతో గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయానికి రూ.4లక్షలు, యాదవ సంఘానికి రూ.4లక్షలతో ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఇప్పటి వరకు రూ.1.23కోట్లలతో కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగుతోందన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగభూషణ్, సాయిలు, నీరడి గంగాధర్, లక్ష్మణ్, రాములు, భూమన్న, న్నారు.

కొనసాగుతున్న కబడ్డీ శిక్షణ శిబిరం


బుస్సాపూర్‌లో కబడ్డీ శిక్షణ పొందుతున్న క్రీడాకారులు

మెండోర, జనవరి7: మండలంలో బుస్సాపూర్ గ్రామంలో అండర్-20బాలబాలికల కబడ్డీ శిక్షణ శిబిరం కొనసాగుతుందని జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారుడు కబడ్డీ గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కబడీడ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జట్టుకు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. సిద్దిపేట్ జిల్లా గజ్వేల్‌లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారు. క్రీడాకారులకు కబడ్డీ గంగాధర్ సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో పీడీ.రాజ్‌కుమార్, ఏలేటి శ్రీనివాస్, మార ముత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టెట్ అర్హతతో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలి

నిజామాబాద్ అర్బన్, జనవరి 7: ఉపాధ్యాయ పదోన్నతులకు టెట్ పాసై ఉండాలనే నిబంధనలను తొలగించి వెంటనే పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర్ అన్నారు. ఆదివారం నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీఈఆర్టీలో డిప్యూటేషన్‌పై ఉన్న ఉపాధ్యాయులందరిని పాఠశాలలకు రిలీవ్ చేయాలని డిప్యూటేషన్ల పేరుతో ఇతర జిల్లాల్లో ఉన్నవారిని సైతం రిలీవ్ చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బాలయ్య, ప్రధాన కార్యదర్శి రాజన్న, గంగారాం, రాజేష్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ


నవీపేటలోదరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవీపేట,జనవరి7: గత నెల 28నుండి ఈ నెల 6వరకు కొనసాగిన ప్రజా పాలనకు సంబంధించిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ ఆదివారం కొనసాగింది. మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, మండల పరిషత్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో 25మంది కంప్యూటర్ ఆపరేటర్లు దరఖాస్తులను ఆన్‌లైన్ చేసే ప్రక్రియ నిర్వహిస్తున్నారు. దరఖాస్తుల ఆన్‌లైన్‌ను ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ పరిశీలించారు. ఈ నెల 17వరకు ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

పేదకుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ


బాధితులకు సరుకులను పంపిణీ చేస్తున్న బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ ప్రిన్సిపాల్

జక్రాన్‌పల్లి,జనవరి7: మండలంలోని బ్రహ్మణ్‌పల్లి గ్రామానికి చెం దిన మొగ్గల సాయన్న ప్రమాదవశాత్తు మరణించగా ఆదివారం ఆ కుటుంబసభ్యులకు బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ యాజమాన్యం ఆర్థిక సహాయం ముందుకు వచ్చింది. ఇటీవల మొగ్గలసాయన్న ప్రమాదవశాత్తు మరణించిన ఈ పాఠశాలలో చదువుకుంటున్న మృతుని కుమారుడు జశ్వంత్‌కుటుంబసభ్యులకు నాలుగైదు నెలలకు సరిపోయే నిత్యవసర సరుకులను ప్రిన్సిపాల్ ఎస్.రవికాంత్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లత దేవరాజ్, ఉపసర్పంచ్ సుప్రియ, బ్రిలియంట్ గ్రామర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయరహదారిపై ప్రమాద ఘంటికలు

● ఒకచోట మిషన్ భగీరథ మేన్‌పైప్‌లైన్ పైకప్పులేని వాల్వుగుంత ● మరోచోట ఫిల్టర్‌వాటర్ వాల్వుగుంత ● ఇబ్బందుల్లో వాహనదారులు


కమ్మర్‌పల్లిలో పైకప్పులేక మిషన్ భగీరథ వాల్వు గుంత


రాజీవ్‌గాంధీ విగ్రహ సమీపంలోని ఫిల్టర్ వాటర్ గుంత

కమ్మర్‌పల్లి, జనవరి 7: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని జాతీయరహదారిపై ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. రహదారికి అతిసమీపంలో ఒకచోట మిషన్ భగీరథ మేన్ పైప్‌లైన్ పైకప్పులేని వాల్వుగుంత, మరోచోట గతంలో ఏర్పాటు చేసిన ఫిల్టర్‌వాటర్ వాల్వుగుంత ప్రమాదభరితంగా మారాయి. చౌట్‌పల్లి చౌరస్తాకు సమీపంలో జాతీయరహదారికి అతిచేరువలో మిషన్ భగీరథ వాటర్ వాల్వుగుంత ఉంది దానికి పైకప్పులేకపోగా రహదారికి ఆనుకుని ఉండడంతో అటుగావెళ్లే వాహనాదారులు ఆదమరిస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా రాజీవ్‌గాంధీ విగ్రహం సమీపంలో గతంలో ఫిల్టర్ వాటర్ పైప్‌లైన్ వాల్వుకోసం ఏర్పాటు చేసిన సిమెంట్ గుంత పైకప్పులేకుండా ఉంది. ఇటీవలే రహదారికి మధ్యలో డివైడర్ ఏర్పాటు జరిగింది. దీంతో ఓ గుంత కాస్త రహదారికి సమీపంగా రావడంతో ప్రమాదభరితంగా మారింది. డివైడర్ల ఏర్పాటు సమయంలో వృథాగాపడిఉన్న ఫిల్టర్ వాటర్ గుంతలను పూడ్చివేయించిన అధికారులు ఈ గుంతను మాత్రం పట్టించుకోలేదు పనికిరాని గుంతను పూడ్చాలని స్థానికులు కోరుతున్నా పట్టించుకోవడంలేదన్న ఆరోపనలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తూ ప్రమాదభరితంగా మారిన గుంతను పూడ్చాలని మిషిన్‌భగీరథ గుంతపై పైకప్పు ఏర్పాటు చేయించాలని స్థానికులు వాహనాదారులు కోరుతున్నారు.

ఇలపై ఇంద్రధనస్సు

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని 'ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు.. పవర్డ్‌బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన' వారి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో ఆదివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ సంక్రాంతి సంబురాల ముత్యాల ముగ్గు పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశు మందిర్ మైదానంలో మహిళల ముత్యాల ముగ్గులతో రంగుల హరివిల్లుగా మారింది. అలాగే బాన్సువాడలో నిర్వహించిన ముత్యాల ముగ్గు పోటీలకు విశేష స్పందన లభించింది. పోటీల్లో పాల్గొనేందుకు యువతులు, మహిళలు భారీగా తరలివచ్చారు.



కామారెడ్డిలో రెండో బహుమతి గెలుచుకున్న ముగ్గు



.. మూడో బహుమతి గెలుచుకున్న ముగ్గు



ముగ్గులను పరిశీలిస్తున్న ముఖ్యఅతిథి ఇందుప్రియ, ఆంధ్రజ్యోతి సిబ్బంది




ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు





కామారెడ్డిలో ముగ్గులు వేస్తున్న మహిళలు





బాన్సువాడలో సూర్యుడి ముగ్గు



ఏబీఎన్ చిత్రం



హరిదాస్ చిత్రం



నెమలి ఆకారం చిత్రం



అక్షింతలు పంపిణీ చేస్తున్న శ్రీరామ ట్రస్టు సభ్యులు

భక్తిశ్రద్ధలతో రాములోరి అక్షింతల పంపిణీ


మద్నూర్, జనవరి 7: మండల కేంద్రంలో మార్వాడీ సమాజ్ ఆధ్వర్యంలో రాములోరి అక్షింతలను మార్వాడీ సమాజ్ సభ్యులు ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రతి హిందువు కుటుంబం వద్దకు వెళ్లి అక్షింతలతో పాటు రామ మందిరం ఆహ్వాన పత్రం, ఫొటో అందజేశారు. ఈ నెల 22న అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట సమయంలో గ్రామంలోని దేవాలయాల్లో జరిగే పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని కుటుంబాలకు ఆహ్వానించారు. ప్రాణ ప్రతిష్ట పూర్తయ్యాక అక్షింతలు తలపై చల్లుకోవాలని, ఆ రోజు రాత్రి ప్రతి ఇంటి ఆవరణలో 5 దీపాలను వెలిగించాలని సూచించారు. శ్రీరామ జన్మభూమి తీర్థ శ్రేష్ట సభ్యులతో పాటు మార్వాడీ సమాజ్ వారు పంపిణీ చేశారు. పలు కుల సంఘాల వారు సైతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లింగాయత్, జంగమ, మున్నూరు కాపు, విశ్వ బ్రాహ్మణులు తదితరులు తమ కులాల వారీగా ఇంటింటికి వెళ్లి అక్షింతలు పంపిణీ చేయడం జరిగింది.

రామారెడ్డి: మండలం మోషంపూర్ గ్రామంలో ఆదివారం అయోధ్య శ్రీరామ అక్షింతల రథయాత్రను వైభవంగా నిర్వహించారు. రామజన్మభూమి తీర్థ ట్రస్ట్ పంపిణీ చేసిన అక్షింతలను గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా రథంపై ఊరేగింపు నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున మంగళహారతులు పట్టుకుని భక్తి శ్రద్ధలతో రథయాత్రలో పాల్గొన్నారు.

కామారెడ్డిటౌన్: జిల్లా కేంద్రంలోని 45 వ వార్డులో అయోధ్య రాముని అక్షింతలను వైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి పంపిణీ చేశారు. కౌన్సిలర్ పిట్లవేణు వార్డులో రాముని అక్షింతలను ఉరేగింపుగా తీసుకురావడంతో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ అక్షింతలను స్వీకరించారు.



వంతెన నిర్మాణానికి వాగులో తవ్వకాలు చేసిన దృశ్యం



నిర్మాణానికి కంకర నిల్వ చేసిన దృశ్యం

వంతెన నిర్మాణ పనులు కొనసాగేనా?

- కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- పనులను ఆపివేయాలని ఎమ్మెల్యే ఆదేశం



నిజాంసాగర్, జనవరి 7: ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూసిన సింగీతం - వెల్లుట్ల రహదారి వంతెన నిర్మాణానికి గత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వంతెన నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 4 కోట్ల 80 లక్షలు నిధులను మంజూరు చేసింది. సెప్టెంబరు 2023 లో అప్పటి జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు చేజిక్కించుకున్న కాంట్రాక్టర్ పనులను ఎన్నికల కోడ్‌కు ముందుగానే ప్రారంభించారు. వెల్లుట్ల - సింగీతం వాగుపై వంతెన నిర్మాణం పనులు చకచక జరుగుతుండటంతో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం పనులు నిలిపి వేయాలంటూ సదరు కాంట్రాక్టర్‌కు హుకుం జారీ చేశారు. వంతెన నిర్మాణానికి ముడి సరుకు సమకూర్చడమే కాకుండా వాగులో వంతెన నిర్మాణానికి పునాదుల తవ్వకం పనులను చేపట్టారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు ఈ పనులను నిలిపి వేయాలని హుకుం జారీ చేయడంతో వంతెన నిర్మాణ పనులునిలిచిపోయాయి. ఎన్నో సంవత్సరాలుగా సింగీతం - వెల్లుట్లకు రవాణా సౌకర్యం కల్పించేందుకు సింగీతం వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని పాలకులకు ఎన్నో మార్లు విజ్ఞప్తి చేసినప్పటికి ఎట్టకేలకు 2023 ఆగస్టులోనే వంతెన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంతెననిర్మాణ పనులు నిలిపి వేయడంతో ఇక వంతెననిర్మాణం జరిగేనా అని సింగీతం వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు కాంట్రాక్టర్‌కు జుక్కల్ నియోజకవర్గంలోనాలుగు చోట్ల వంతెననిర్మాణం పనులు చేజిక్కించుకున్నారు. కానీ సింగీతం వాగుపైనిర్మాణం చేపట్టే వంతెనను నిలిపి వేయాలని హుకుం జారీ చేయడంతో నియోజకవర్గంలోని మరో 3 వంతెనల నిర్మాణం పనులను కూడా నిలిపి వేసినట్లు సమాచారం. జుక్కల్ నియోజకవర్గంలో దాదాపు ఎస్‌డీఎఫ్ నిధుల కిందట కోట్లరూపాయల పనులు మంజూరైనప్పటికి వాటన్నింటిని నిర్మాణాలు జరుగకుండా అధికార పార్టీ నిలిపివేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారాతెలిసింది. ప్రభుత్వాలు, పాలకులు మారినా అభివృద్ధి పనులు చేపట్టాల్సిన ప్రజా ప్రతినిధులు గత ప్రభుత్వ హయాంలో నిర్మాణానికి శ్రీకారం చుట్టిన పనులునిలిపివేయడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వ హయాంలో మంజూరై పనులుచేపడితే కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని నిలిపి వేస్తారా అనేది ప్రశ్నార్థకమే.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు

మాచారెడ్డి, జనవరి 7: మండలంలోని చుక్కపూర్ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వామివారికి అర్చనలు, అభిషేకాలు, హారతులు వంటి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి వెండితో చేసిన కండ్లు, కోరమీసం, పట్టణామాలు, ముక్కు వంటికి సమర్పించారు. సంతానం లేనటువంటివారు సంతనదేవతకు ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

బీర్కూర్‌లో వృద్ధులకు రగ్గుల పంపిణీ

బీర్కూర్, జనవరి 7: మండల కేంద్రంలో ఆదివారం బీర్కూర్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు రగ్గులను పంపిణీ చేశారు. చలితీవ్రత పెరగడంతో వృద్ధులకు రగ్గులను పంపిణీ చేయాలని నిర్ణయించామని ఈ మేరకు బీర్కూర్ రెడ్‌క్రాస్ సొసైటీ తరఫున గ్రామంలోని నిరుపేద వృద్ధులకు రగ్గులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ విజయ్, వైస్ ఛైర్మన్ గంగాధర్ రావు, డిస్ట్రిక్ట్ మెంబెర్ మేకల విట్టల్, అశోక్, విజయ్, బసంత్, తదితరులు పాలొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి ఎంపీటీసీలు

జుక్కల్, జనవరి 7: జుక్కల్ నియోజకవర్గంలోని పలువురు ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు సమక్షంలో, మద్నూర్ మాజీ ఎఎంసీ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో లచ్చన్ ఎంపీటీసీ నాగమణి, హండెకేలూర్ ఎంపీటీసీ విజయ్, ఉప సర్పంచ్ ఏక్‌నాథ్‌లు జుక్కల్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సాయిలు, మనోహర్‌దేశాయి పాల్గొన్నారు.

మాంజా తెగి ఇద్దరికి తీవ్ర గాయాలు

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

భిక్కనూరు, జనవరి 7: మండల కేంద్రంలో ద్విచక్ర వాహనంపై రామాయంపేట వైపునకు వెళ్తున్న ఇద్దరికి చైనా మాంజా తెగి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రత్యక్షసాక్షుల కథనం ప్రకారం.. మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన అరవింద్, సాయి ద్విచక్ర వాహనంపై భిక్కనూరు నుంచి రామాయంపేటకు శనివారం సాయంత్రం వెళ్తుండగా సిద్ధ రామేశ్వరస్వామి ఆలయ కమాన్ వద్దకు రాగానే గాలిపటం మాంజా అరవింద్‌కు మెడకు, చెవికి, సాయికి చెయ్యి, చెంపకి తాకడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పెద్దగా కేక లు వేస్తూవారు వాహనాన్ని నిలిపివేయగా అక్కడే ఉన్నవారు గమనించి వారికి చుట్టుకున్న మాంజాను తొలగించారు. అప్పటికే వారిక తీవ్ర గాయాలై రక్తస్రావం కావంతో వెంటనే కామారెడ్డి జిల్లా ఆసుపత్రికి తర లించారు. భిక్కనూరు ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు మాంజా తెగి గాయా లయ్యాయని, మండల కేంద్రంలో నిషేధిత చైనా మాంజాను పెద్ద మొత్తంలో విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. వెంటనే పోలీ సులు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



కట్లరాజు మృతదేహం

రాజంపేట, జనవరి 7: మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో ఆదివారం రెడ్డిచెరువులో అనుమానాస్పదంగా కట్లరాజు(30) అనే యువకుడు మృతి చెందినట్లు సీఐ తిరుపతయ్య తెలిపారు. శనివారం ఎప్పటిలాగే కూలిపనికి వెళ్లిన రాజు మధ్యాహ్నం సమయంలో రెడ్డి బోయిన భాస్కర్, విస్లావత్ సంఫీరాంతో కలిసి ఎల్లపూర్ తండా వాగులు చేపలు పట్టి అమ్ముకున్నారు. ఆ తర్వాత ముగ్గురు కలిసి కల్లు కంపౌండ్‌కు వెళ్లా రు. అక్కడ కల్లు తాగే సమయంలో రాజు, సంఫీరాంకు గొడవ జరిగింది. ముగ్గురు కల్లుకంపౌండ్ నుంచిబయటకు వెళ్లి సిద్దాపూర్‌కు రెడ్డిబోయిన భాస్కర్ తిరిగిరాగా రాజు మాత్రం రాత్రయిన తిరిగి రాలేదు. దీంతో రాజు తండ్రి బాలయ్య చుట్టు పక్కల వెతుకుతూ భాస్కర్‌ను తన కొడుకు గురించి ఆరాతీశాడు. భాస్కర్ తనకు తెలియదని సమాధానం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థుల సహాయంతో చుట్టుపక్కల వెతికాడు. కానీ ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఆదివారం ఉదయం చెరువు ఒడ్డున రాజుకుచెందిన చెప్పులు, ఫోన్, డబ్బులు ఉన్నాయని గ్రామస్థులు చెప్పడంతో బాలయ్య వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి చెరువులో వెతకగా మృతదేహం లభ్యమైందని తెలిపారు. మృతదేహాన్ని బయటకు తీసి తమకు సమాచారం అందించారని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని తరలిస్తుండగా గ్రామస్థులు, కుటుంబ సభ్యులు పోలీసులను అడ్డుకుని పోలీసుస్టేషన్ ముందు నిరసన తెలిపారు. మద్యం తాగించి తన కొడుకును రెడ్డబోయిన భాస్కర్, ఇస్లావత్ సంఫీరాంలు హత్య చేశారని ఆరోపించారు. సమగ్ర విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు నచ్చజెప్పి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

ప్రియా 35 - సలార్
దర్శన్ - ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్
శాంతి - ఎనిమల్
ప్రియా 70 - హాయ్ నాన్న

బాన్సువాడ

మహేశ్వరి - సలార్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	160	180
వెన్‌కాబ్(కిలో)	:	100	180	210

